క్లుప్తంగా

గీత కార్మికులకు రక్షణ కిట్ల పంపిణీ


సేఫ్టీ మోకులు అందుకున్న గీత కార్మికులు

మునగాల : మండల కేంద్రంలో గౌడ వృత్తి ఆధారంగా జీవిస్తున్న పలువురు గీత కార్మికులకు మంగళవారం రక్షణ కవచ కిట్లను (సేఫ్టీ మోకులు) పంపిణీ చేసినట్లు కౌండిన్య గౌడ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు గండు అంజయ్య తెలిపారు. కౌండిన్య సంఘం రాష్ట్ర నాయకుడు కేవీఎల్ఎన్.ప్రసాద్ తన సొంత ఖర్చులతో మండల కేంద్రానికి చెందిన 40 మంది గీత కార్మికులకు ప్రత్యేక శిక్షణ ఇప్పించి సేఫ్టీ మోకులు అందజేసినట్లు తెలిపారు. జిల్లా మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, కోదాడ ఎమ్మెల్యే పద్మావతిల సహకారంతో ప్రతి గీత కార్మికుడికి ప్రభుత్వం నుంచి పథకాలు, సాయం అందే విధంగా కృషిచేస్తామని అంజయ్య తెలిపారు. కార్యక్రమంలో గీత కార్మికులు బత్తిని సీతారాములు, అంతుల రాములు, మండవ వెంకటేశ్వర్లు, వత్సవాయి రాములు, బత్తిని నాగరాజు, తదితరులు ఉన్నారు.

ఉపాధి హామీ పనుల గుర్తింపుపై తీర్మానం


పాతదొనబండతండాలో గ్రామ సభలో పాల్గొన్న అధికారులు, గ్రామస్తులు

మఠంపల్లి : ఉపాధి హామీ పనులను గ్రామాభివృద్ధికి ఉపయోగించుకోవాలని ఏపీఓ ఉమాదేవి అన్నారు. మంగళవారం మండలంలోని దొనబండతండా గ్రామ పంచాయతీలో రానున్న ఏడాదికి చేపట్టనున్న ఉపాధి హామీ పనుల గుర్తింపుపై తీర్మానాన్ని ఆమోదించారు. కార్యక్రమంలో టెక్నికల్ అసిస్టెంట్ బుంగయ్య, కార్యదర్శి చంద్రశేఖర్, ఫీల్డ్ అసిస్టెంట్, మేట్లు, గ్రామస్తులు పాల్గొన్నారు.

ప్రతి ఇంట్లో మరుగుదొడ్డి నిర్మించుకోవాలి


గరిడేపల్లిలో గ్రామసభలో మాట్లాడుతున్న ఎంపీడీఓ సరోజ

గరిడేపల్లి : ప్రతి ఇంట్లో మరుగుదొడ్డి నిర్మించుకోవాలని ఎంపీడీఓ సరోజ కోరారు. మంగళవారం గరిడేపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఉపాధి హామీ పనులపై నిర్వహించిన గ్రామసభలో ఆమె పాల్గొని మాట్లాడారు. ప్రతి ఇంట్లో ఇంకుడు గుంత నిర్మించుకుంటే బిల్లులు చెల్లిస్తామన్నారు. మండలంలోని అన్ని గ్రామాల్లో ఇందిరమ్మ కమిటీలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి నాగేశ్వరరావు, బండా నర్సిరెడ్డి, ఫీల్డ్ అసిస్టెంట్ మేకపోతుల సరిత, బిల్ కలెక్టర్ రావుల వెంకన్నగౌడ్, సతీష్, సూదిరెడ్డి నర్సిరెడ్డి, లక్ష్మారెడ్డి, హుస్సేన్, శ్రీనివాసరెడ్డి, పెండెం కాశయ్య, మాతంగి గోపి తదితరులు పాల్గొన్నారు.

విలీన సభ పోస్టర్ విడుదల


వాల్ పోస్టర్ విడుదల చేస్తున్న నాయకులు

నేరేడుచర్ల : హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన్ భవనంలో ఈనెల 20వ తేదీన నిర్వహించబోయే టీయూసీఐలో ఐఎఫ్‌టీయూ విలీన సభను విజయవంతం చేయాలని పలువురు నాయకుల కోరారు. మంగళవారం నేరేడుచర్లలోని పద్మావతి నగర్‌లో విలీన సభ పోస్టర్ ఆవిష్కరించి మాట్లాడారు. కార్యక్రమంలో సంఘం నాయకులు ఉబ్బపల్లి సైదులు, రజాక్, మాతంగి విజయ్, దేవయ్య, తాళ్లూరి రంగయ్య, ఆనంద్, వెంకన్న, లక్ష్మయ్య, సయ్యద్ తదితరులు ఉన్నారు.

ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల పరిశీలన


మఠంపల్లిలో ప్లాట్లను పరిశీలిస్తున్న ఆర్ఐ, జేపీ

మఠంపల్లి : మఠంపల్లి గ్రామ పంచాయతీ పరిధిలో ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల పరిశీలన మంగళవారం కొనసాగింది. ఈ సందర్భంగా ఆర్ఐ జానీపాషా, జేపీ ఎం.మట్టయ్యలు దరఖాస్తుదారుల ప్లాట్లను పరిశీలించారు. సుమారు 950 మంది ఎల్ఆర్ఎస్‌కు దరఖాస్తులు చేశారని తెలిపారు. వారి వెంట పంచాయతీ సిబ్బంది తదితరులు ఉన్నారు.

అబ్దుల్ కలాంను ఆదర్శంగా తీసుకోవాలి


నేరేడుచర్ల : అబ్దుల్ కలాం చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న లయన్స్ క్లబ్ సభ్యులు, ఉపాధ్యాయులు

కోదాడరూరల్ : మాజీ రాష్ట్రపతి ఏపీజే అబ్దుల్ కలాంను యువత ఆదర్శంగా తీసుకొని ఉత్తమ భవిష్యత్‌కు బాటలు వేసుకోవాలని బీఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు నయీం అన్నారు. మంగళవారం అబ్దుల్ కలాం జయంతి సందర్భంగా పట్టణంలోని గాంధీ పార్క్‌లో కలాం విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. దేశానికి కలాం చేసిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో నాయకులు పైడిమర్రి సత్తిబాబు, ఇమ్రాన్‌ఖాన్, సుందర్ బాబు, అబుబాకర్, నాగరాజు, చీమ శ్రీను, సిద్దెల రాంబాబు, సంపత్, వెంకటేష్ తదితరులు ఉన్నారు.

దేశం కోసం జీవితాన్ని త్యాగం చేసిన కలాం

శాస్త్ర సాంకేతిక రంగంలో విశిష్ట సేవలు అందించి దేశం కోసం తన జీవితాన్ని త్యాగం చేసిన గొప్ప వ్యక్తి అబ్దుల్ కలాం అని స్వర్ణభారతి ట్రస్ట్ గౌరవ అధ్యక్షుడు నీలా సత్యనారాయణ అన్నారు. మంగళవారం గాంధీ పార్క్‌లో విజయాభవ, స్వర్ణభారతి ట్రస్ట్, ఇరుకుళ్ల ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన కలాం జయంతి వేడుకల్లో ఆయన పాల్గొని కలాం విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో గాదంశెట్టి శ్రీనివాసరావు, చెన్నకేశవరావు, సత్యనారాయణ, రాయపూడి వెంకటనారాయణ, సాంబశివరావు, నరేందర్, ప్రసాద్ తదితరులు ఉన్నారు.

కాంగ్రెస్ మైనార్టీ సెల్ ఆధ్వర్యంలో..

కోదాడలో కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ ఆధ్వర్యంలో కలాం జయంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా గాంధీ పార్క్‌లోని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో డివిజన్ మైనార్టీ సెల్ అధ్యక్షుడు బాజాన్, అలీబాయ్, ఎస్‌దాని, షాబుద్దీన్, ఖాజామొయినుద్దీన్, ఎజాజ్, జహీర్, ఖాసీం, ముస్తాఫా తదితరులు ఉన్నారు.

లాలితండాలో కలాం జయంతి వేడుకలు

మఠంపల్లి : మండలంలోని లాలితండాలో మాజీ రాష్ట్రపతి డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం జయంతిని మంగళవారం సేవాలాల్ సేన ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కలాం చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సేవాలాల్ సేన జిల్లా యువజన విభాగం అధ్యక్షుడు బాలునాయక్, రవీందర్ నాయక్, గోపినాయక్, వెంకీనాయక్, మహేష్‌నాయక్, సైదులునాయక్, నరసింహనాయక్, కోటానాయక్, సక్కు తదితరులు పాల్గొన్నారు.

నేరేడుచర్లలోని జెడ్పీహెచ్ఎస్‌లో..

నేరేడుచర్ల : భారత మాజీ రాష్ట్రపతి, భారత రత్న డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం జయంతిని మంగళవారం నేరేడుచర్లలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బట్టు మధు, నేరేడుచర్ల లయన్స్ క్లబ్ అధ్యక్షుడు జిలకర రామస్వామి, ఇంపాక్ట్ ఇంటర్నేషనల్ నేరేడుచర్ల హరివిల్లు అధ్యక్షురాలు వీరవెల్లి శ్రీలతలు.. కలాం చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు వీరబాబు, సైదులు, జానకిరాములు, నర్సింహారావు, మాధవి, అన్నపూర్ణ, నాగమణి, బికోజి, రామ్మూర్తి, బాలు, శ్రీనివాస్‌రెడ్డి, యాదగిరి, విజయలక్ష్మి, శ్రీనివాస్‌రావు, వెంకటేశ్వర్లు, నగేష్, సరస్వతి తదితరులు ఉన్నారు.


కోదాడరూరల్ : కలాం విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న బీఆర్ఎస్ నాయకులు


మఠంపల్లి : లాలితండాలో కలాం చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న సేవాలాల్ సేన నాయకులు

ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించాలి


ఆకుపాములలో ప్లాట్లను పరిశీలిస్తున్న మండల ప్రత్యేక అధికారి శిరీష

మునగాల : ప్రస్తుత వానాకాలం సీజన్‌కు సంబంధించి మరో పక్షం రోజుల్లో వరి కోతలు ప్రారంభం కానున్నందున ధాన్యం కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించాలని జెడ్పీ సీఈఓ, మండల ప్రత్యేక అధికారి శిరీష కోరారు. మంగళవారం మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో ఈజీఎస్ సిబ్బంది, గ్రామ పంచాయతీ కార్యదర్శులు, అగ్రికల్చర్, హార్టీ కల్చర్, ఇరిగేషన్ శాఖల సిబ్బందితో ఆమె సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఈజీఎస్ విభాగంలో వచ్చే ఆర్థిక సంవత్సరానికి లేబర్ బడ్జెట్‌కు అనుగుణంగా ప్రతి గ్రామపంచాయతీలో 300 శాతం పనులను అన్ని శాఖల సిబ్బందిని అనుసంధానం చేసుకొని వచ్చే నెల 20 లోగా గుర్తించాలని ఆదేశించారు. ఉపాధి హామీ పథకం సోషల్ ఆడిట్ ఫైల్స్ నిర్వహణ, గ్రామపంచాయతీ రికార్డుల నిర్వహణపై ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. అనంతరం ఆకుపాములలో పశువైద్య శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గాలికుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమాన్ని ప్రారంభించారు. అదేవిధంగా గ్రామంలో ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల ప్రక్రియలో భాగంగా ప్లాట్లను ఆమె పరిశీలించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ కె.రమేష్‌దీనదయాళ్, తహసీల్దార్ వి.ఆంజనేయులు, ఉపాధి హామీ ఏపీఓ శైలజ, ఈసీ కళ్యాణ్, టీఏలు, ఐకేపీ సీసీలు, ఫీల్డ్ అసిస్టెంట్లు, పంచాయతీ కార్యదర్శులు, అధికారులు పాల్గొన్నారు.

తెగుళ్లు సోకిన వరి పొలాల పరిశీలన

సాక్షి ఎఫెక్ట్..


నడిగూడెం : రామాపురం వద్ద రైతులకు సూచనలిస్తున్న ఏడీఏ యల్లయ్య

నడిగూడెం : మండలంలోని పలు గ్రామాల్లో సాగులో ఉన్న వరి పొలాలకు గత కొద్ది రోజులుగా తెగుళ్ల బెడద పెరిగింది. దీంతో మంగళవారం సాక్షిలో వరి పంటకు తెగుళ్ల బెడద అనే శీర్షికతో ప్రచురితమైన కథనానికి వ్యవసాయ శాఖ అధికారులు స్పందించారు. రామాపురంలో తెగుళ్లు సోకిన పలువురి రైతుల వ్యవసాయ పొలాలను కోదాడ వ్యవసాయ సహాయ సంచాలకులు డి.యల్లయ్య సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రస్తుతం వాతావరణంలో మార్పుల వలన వరి పంటకు తెగుళ్లు సోకి పంటను నష్ట పరుస్తున్నాయన్నారు. కావున రైతులు వరి పంటలో సస్యరక్షణ చర్యలు చేపట్టాలని కోరారు. వరికి తాటాకు తెగులు, నల్లి ఆశిస్తున్నాయని, వాటి నివారణకు పిప్రోనిల్, ఇమిడాక్లోప్రిడ్‌లు కలిపి ఉన్న ద్రావణాన్ని 100 మి.లీ ఎకరానికి పిచికారీ చేయాలని సూచించారు. నత్రజని వాడకం తగ్గించాలన్నారు. ఈ కార్యక్రమంలో నడిగూడెం మండల వ్యవసాయాధికారి ఆర్.దేవప్రసాద్, ఏఈఓలు పిచ్చయ్య, ఉప్పయ్య, రేణుక, రైతులు పాల్గొన్నారు.

ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం


ఆత్మీయ సమ్మేళనంలో ఉపాధ్యాయులు, పూర్వ విద్యార్థులు

గరిడేపల్లి : పదో తరగతి పూర్తయి 25 ఏళ్లు అవుతున్న సందర్భంగా గరిడేపల్లి మండలంలోని కల్మలచెరువులో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1996– 2000 విద్యా సంవత్సరంలో 6 నుంచి 10వ తరగతి వరకు చదివిన విద్యార్థులు మంగళవారం పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం, సిల్వర్ జూబ్లీ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఒకరినొకరు ఆత్మీయంగా పలకరించుకొని, బాల్య స్మృతులను గుర్తుకు తెచ్చుకుని ఆనందపడ్డారు. అనంతరం తమకు చదువు నేర్పిన గురువులను సన్మానించి ఆశీర్వాదం పొందారు. కార్యక్రమంలో నాటి ఉపాధ్యాయులు రావిరాల అంజయ్య, రంగారెడ్డి, పూర్వ విద్యార్థులు దుర్గ, కల్పన, రాంబాబు, చంద్రయ్య, సంజీవ్, నాగేశ్వర్, రవి, రాముడు, సైదులు, శ్రీను, నరేష్, శ్యాంసుందర్, నాగాచారి, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

ప్రతి బూత్‌లో 200 సభ్యత్వాలు లక్ష్యం


బాలాజీనగర్‌లో బీజేపీ సభ్యత్వాలు అందజేస్తున్న పార్టీ నాయకులు

కోదాడరూరల్ : కోదాడ పట్టణ పరిధిలోని బాలాజీనగర్‌లో బీజేపీ నాయకులు మంగళవారం బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. దేశవ్యాప్తంగా ప్రధాని మోదీ చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై ప్రజలు బీజేపీ వైపు మొగ్గుచూపుతున్నారన్నారు. ప్రతి బూత్‌లో 200 మందికి సభ్యత్వ నమోదు చేయాలనే లక్ష్యంతో పనిచేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు నూనె సులోచన, బొలిశెట్టి కృష్ణయ్య, బాణోతు అనూష, జల్లా జనార్దన్‌రావు, శంకర్‌నాయక్, బాణోతు నాగేశ్వరరావు, సీత తదితరులు ఉన్నారు.

చందాలు వేసుకొని.. కోతులను పట్టించారు


బోనులో కోతులు

గరిడేపల్లి : మండలంలోని సర్వారం గ్రామంలో కోతుల బెడదతో ఇబ్బందులు పడుతున్న ప్రజలు చందాలు వేసుకొని వాటిని పట్టించి అడవి ప్రాంతానికి తరలించారు. సామాజిక మాధ్యమాల్లో కోతులు పట్టే వారి అడ్రస్ తెలుసుకున్న గ్రామస్తులు మంగళవారం వారిని పిలిపించి కోతులను పట్టించారు. గ్రామంలో రూ.15వేలు సేకరించి కోతులు పట్టినందుకు కోతికి రూ. 300ల చొప్పున చెల్లించారు. గ్రామంలో కోతుల పెడుతున్న ఇబ్బందులు తట్టుకోలేక తామే స్వచ్ఛందంగా వాటిని పట్టించి అడవి ప్రాంతానికి తరలించినట్లు గ్రామస్తులు తెలిపారు.

కొనసాగుతున్న కళాశాలల బంద్


హుజూర్‌నగర్ : నిరసన తెలుపుతున్న ప్రియదర్శిని కళాశాల కరస్పాండెంట్, అధ్యాపకులు


నేరేడుచర్లలో నిరసన వ్యక్తం చేస్తున్న అధ్యాపకులు

నేరేడుచర్ల : ప్రైవేటు డిగ్రీ కళాశాలల్లో చదువుతున్న విద్యార్థులకు గత మూడు ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంటు నిధులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ ప్రైవేటు డిగ్రీ, పీజీ కళాశాలలు చేపడుతున్న బంద్ మంగళవారం రెండవ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా అరబిందో డిగ్రీ కళాశాల అధ్యాపకులు బంద్ పాటించి నిరసన తెలిపారు. కరస్పాండెంట్ కట్టా ప్రవీణ్‌కుమార్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రభుత్వం ఇవ్వాల్సిన ఆర్టీఎఫ్ చెల్లించకపోవడంతో కళాశాలల నిర్వహణ భారంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు లింగారెడ్డి, వెంకటేశ్వర్లు, శ్రీనివాసాచారి, ప్రభాకర్, బాలకృష్ణ, రేణుక, కావ్య, నాగ ప్రసాద్, ఆంజనేయులు, సతీష్, సైదిరెడ్డి తదితరులు ఉన్నారు.

భారంగా మారిన కళాశాల నిర్వహణ

హుజూర్‌నగర్ : ప్రభుత్వం విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్ చెల్లించకపోవడంతో కళాశాల నిర్వహణ భారంగా మారిందని ప్రియదర్శిని కళాశాల కరస్పాండెంట్ పశ్య శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రైవేట్ డిగ్రీ, పీజీ కళాశాలల బంద్‌లో భాగంగా మంగళవారం హుజూర్‌నగర్‌లోని ప్రియదర్శిని కళాశాలను బంద్ చేసి కళాశాల గేటు ముందు నిరసన వ్యక్తం చేసి మాట్లాడారు. ప్రభుత్వం గత మూడేళ్లుగా ప్రైవేట్ డిగ్రీ కళాశాలల విద్యార్థులకు ఫీజు రియింబర్స్‌మెంట్ చెల్లించడం లేదని తెలిపారు. ప్రభుత్వం ఇవ్వాల్సిన ఆర్‌టీఎఫ్ చెల్లించాలని కోరారు. కార్యక్రమంలో ప్రిన్సిపాళ్లు ఎం.రవీందర్, సీహెచ్.బాలు, అధ్యాపకులు పాల్గొన్నారు.

వర్షంతో నష్టపోయిన రైతులను ఆదుకోవాలి


వైకుంఠాపురంలో నేలకొరిగిన వరి పొలాన్ని పరిశీలిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

నేరేడుచర్ల : వర్షానికి పంటలు దెబ్బతిని నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ నాయకుడు రాపోలు నవీన్‌కుమార్ డిమాండ్ చేశారు. మంగళవారం నేరేడుచర్ల మండలం వైకుంఠాపురం గ్రామ సమీపంలో ఈదురుగాలులతో కూడిన వర్షానికి నేలకొరిగిన అంకిరెడ్డి పున్నమ్మ పంట పొలాన్ని బీఆర్ఎస్ నాయకులతో కలిసి ఆయన పరిశీలించి మాట్లాడారు. నష్టపోయిన రైతులకు ఎకరానికి రూ. 10 వేల చొప్పున పరిహారాన్ని చెల్లించాలని, వ్యవసాయ అధికారులు పంట నష్టాన్ని పరిశీలించి, వివరాలు నమోదు చేసుకోవాలని కోరారు. ఆయన వెంట నాయకులు మల్లారెడ్డి, జిలకర రామస్వామి, రైతులు అంకిరెడ్డి పున్నమ్మ, నూకల సత్యనారాయణరెడ్డి, అంకిరెడ్డి సోమయ్య, సైదులు తదితరులు ఉన్నారు.

పశువైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి


మునగాల పశువైద్యశాలలో గాలికుంటు వ్యాధి నివారణ టీకా వేస్తున్న వైద్యాధికారిణి మమత

మునగాల : ఉచిత పశు వైద్య శిబిరాలను పాడి రైతులు, పశువుల యజమానులు సద్వినియోగం చేసుకోవాలని మండల ప్రత్యేక అధికారి, జెడ్పీ సీఈఓ శిరీష అన్నారు. మంగళవారం మండలంలోని ఆకుపాముల, మునగాల పశువైద్యశాలలో ఏర్పాటు చేసిన పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేసే కార్యక్రమాన్ని ఆమె ప్రారంభించారు. రెండు వైద్యశాలల్లో మంగళవారం 257 పశువులకు టీకాలు వేసినట్లు వైద్యాధికారులు టి.హరిత, బి.మమత తెలిపారు. కార్యక్రమంలో ఎంపీడీఓ కె.రమేష్‌దీనదయాళ్, పశువైద్య సిబ్బంది పాల్గొన్నారు.

పాడి రైతులు సద్వినియోగం చేసుకోవాలి


గరిడేపల్లి : సీత్లాతండాలో గాలికుంటు వ్యాధి నివారణ టీకా వేస్తున్న వైద్యాధికారి

గరిడేపల్లి : పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమాన్ని పాడి రైతులు సద్వినియోగం చేసుకోవాలని మండల పశువైద్యాధికారి రవినాయక్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంతో పాటు పొనుగోడు, కల్మలచెరువు, గడ్డిపల్లి గ్రామాల్లో గాలికుంటు నివారణ టీకాలు వేసే కార్యక్రమం నిర్వహించారు. 25 ఆవులు, 243 గేదెలకు టీకాలు వేసినట్లు పశువైద్యాధికారి తెలిపారు. కార్యక్రమంలో పశువైద్యాధికారులు టి.సురేష్, శ్రీకాంత్, జయసుధ, సిబ్బంది అజాహర్, రజిత, ఉపేందర్ రావు, రాజేందర్, దేవకన్య, మధు, గోపాలమిత్రలు వీరారెడ్డి, వెంకటేశ్వర్లు, శేఖర్, రైతులు పాల్గొన్నారు.

అర్ధ శతాబ్ది ఉత్సవాలను జయప్రదం చేయాలి


అర్ధ శతాబ్ది ఉత్సవాల పోస్టర్ ఆవిష్కరిస్తున్న పీడీఎస్‌యూ నాయకులు

హుజూర్‌నగర్ : పీడీఎస్‌యూ అర్ధ శతాబ్ది ఉత్సవాలను జయప్రదం చేయాలని ఆ సంఘం జిల్లా కార్యదర్శి మాలోతు చందర్ రావు అన్నారు. మంగళవారం హుజూర్‌నగర్‌లోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పీడీఎస్‌యూ అర్ధ శతాబ్ది ఉత్సవాల పోస్టర్‌ను విద్యార్థులతో కలిసి ఆవిష్కరించి మాట్లాడారు. అర్ధ శతాబ్ది ఉత్సావాల లో భాగంగా కోదాడలోని ఆర్ఎస్‌వీ ఫంక్షన్ హాల్‌లో అక్టోబర్ 20న జరిగే సభను, అక్టోబర్ 24న ఉస్మానియా యూనివర్సిటీలో గల ఠాగూర్ ఆడిటోరియంలో జరిగే సభలను జయప్రదం చేయాలని ఆయన కోరారు. కార్యక్రమంలో నాయకులు జరీనా, మౌనిక, శిరీష, జ్యోతి, మౌనిక, సుశీల, శాంతి, కుమారి, కవిత, ఉదయ్, రాఖీ, అభిషేక్, ఉదయ్, గౌతమ్, కుమార్, నాగరాజు, రాజు, మధుకర్, సురేష్, తదితరులు పాల్గొన్నారు.

సైదులుగౌడ్ మృతి తీరని లోటు


సైదులుగౌడ్ మృతదేహం వద్ద నివాళులర్పిస్తున్న నాగన్నగౌడ్, నాయకులు

హుజూర్‌నగర్ : కాచవారిగూడెం మాజీ సర్పంచ్, హుజూర్‌నగర్‌కు చెందిన పుట్ట సైదులుగౌడ్ మృతి తీరని లోటని ఐఎన్‌టీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యరగాని నాగన్నగౌడ్ అన్నారు. మంగళవారం హుజూర్‌నగర్‌లో సైదులుగౌడ్ మృతదేహంపై పూలమాల వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. నివాళులర్పించిన వారిలో వివిధ పార్టీలు, ప్రజా సంఘాల నాయకులు ముక్కంటి, యోహాన్, పాలకూరి బాబు, టైలర్ జానీ, దిల్, కృష్ణగౌడ్, మేకల శ్రీనివాస్, కంబాల శ్రీనివాస్, ధనుంజయనాయుడు, కోప్పోజు సూర్యనారాయణ, గుండు వెంకటేశ్వర్లు, జడ శ్రీనివాస్, డి.సత్యనారాయణ, గొట్టె రామయ్య, అజీజ్‌పాషా, ఎ.హరిబాబు, పి.పుల్లారెడ్డి, జె.గురవయ్య, డి.రవీందర్‌రెడ్డి, రాజు, శ్రీను, మల్లయ్య, రసూల్ తదితరులు పాల్గొన్నారు.

దార్ల వెంకటేశ్వర్లు మృతికి సంతాపం

హుజూర్‌నగర్ : పట్టణంలో వెల్డింగ్ వెంకటేశ్వర్లుగా ప్రసిద్ధి చెందిన దార్ల వెంకటేశ్వర్లు మంగళవారం మృతి చెందారు. ఆయన మృతి పట్ల పట్టణానికి చెందిన పలువురు సంతాపం తెలిపారు. అదేవిధంగా మున్సిపాలిటీలో డ్రైవర్‌గా పనిచేస్తున్న మాధవరాయినిగూడెంకు చెందిన మోదాల నాగరాజు అకస్మికంగా మృతి చెందారు. ఆయన మృతి పట్ల మున్సిపల్ పాలకవర్గం, అధికారులు, సిబ్బంది సంతాపం తెలిపారు. వారి కుటుంబ సభ్యులకు సానుభూతిని తెలిపారు.

కోదండ రామాలయంలో చోరీకి యత్నం

నేరేడుచర్ల: నేరేడుచర్లలోని కోదండ రామాలయంలో గుర్తుతెలియని వ్యక్తులు సోమవారం రాత్రి చోరీకి యత్నించారు. ఆలయ ప్రధాన ద్వారానికి వేసిన తాళాన్ని గుర్తుతెలియని వ్యక్తులు పగులగొట్టారని ఆలయ కమిటీ చైర్మన్ కొణతం సత్యనారాయణరెడ్డి పేర్కొన్నారు. మంగళవారం ఉదయం ఆలయ ప్రధాన పూజారి ఆశిష్ ఆలయానికి వచ్చి చూడగా.. తాళం పగులగొట్టి ఉండటం గమనించినట్లు తెలిపారు. అయితే ఆలయంలో ఎలాంటి వస్తువులు కూడా చోరీ జరగలేదని పేర్కొన్నారు.

ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఓటరు నమోదు ప్రారంభం


జప్తివీరప్పగూడెం పాఠశాలలో ఓటరు నమోదును ప్రారంభిస్తున్న దామోదర్‌రెడ్డి

మిర్యాలగూడ : ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఓటరు నమోదు కార్యక్రమాన్ని మంగళవారం మిర్యాలగూడ మండలంలోని జప్తివీరప్పగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పీఆర్‌టీయూ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు యడవెల్లి దామోదర్‌రెడ్డి ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ రాబోయే ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఉన్నత విద్యా సంస్థల్లో పనిచేసే ఉపాధ్యాయులందరు ఓటు నమోదు చేసుకోవాలని, దీనికి 1 నవంబర్ 2018 నుంచి 30 అక్టోబర్ 2024 మధ్యకాలంలో ఉన్నత విద్యాసంస్థల్లో మూడేళ్లు పనిచేసిన వారు అర్హులన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకోవాలని, గతంలో నమోదైనటువంటి ఓటర్లు కూడా ప్రస్తుతం కూడా నమోదు చేసుకోవాలన్నారు. ప్రధానోపాధ్యాయులు పి.శిరీష, ఉపాధ్యాయులు గుడిపాటి కోటయ్య, పోరెడ్డి జగదీశ్వర్‌రెడ్డి, వట్టె మాధవి, టి.శ్రీనివాస్‌రెడ్డి, జలరాం, చంద్రకళ పాల్గొన్నారు.

పీఆర్‌టీయూ ఎమ్మెల్సీ అభ్యర్థి శ్రీపాల్‌రెడ్డిని గెలిపించాలి

తుంగతుర్తి : నల్లగొండ, ఖమ్మం, వరంగల్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పీఆర్‌టీయూటీఎస్ అభ్యర్థి పింగలి శ్రీపాల్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆ సంఘం రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు గుజ్జ భాస్కర్ కోరారు. మంగళవారం మండల కేంద్రంలో ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి ఓటర్ నమోదు కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి శ్రీపాల్‌రెడ్డికి ఉపాధ్యాయులు తమ మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో సంఘం రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు జాటోత్ రాజన్న, చంద్రశేఖర్, గోపగాని ఉపేందర్, శ్రీరాములు, సుందరి శ్రీనివాస్, సుధీర్ రెడ్డి, చంద్రశేఖర్, రఘుపతి, సహదేవ్, యాకయ్య, కృష్ణవేణి, రాజు, నవీన్, ప్రసాద్ పాల్గొన్నారు.

పేదల పక్షాన సీపీఎం పోరాటం

చివ్వెంల : పేదల పక్షాన పోరాడేది సీపీఎం ఒక్కటేనని ఆ పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు నెమ్మాది వెంకటేశ్వర్లు అన్నారు. మంగళవారం మండల పరిధిలోని వల్లభాపురం గ్రామంలో నిర్వహించిన మండల కమిటీ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈనెల 17నుంచి పార్టీ కేంద్ర కమిటీ పిలుపు మేరకు ధరల పెరుగుదలపై దేశ వ్యాప్తంగా అన్ని మండల, పట్టణ కేంద్రాల్లో చేపట్టే నిరసన కార్యక్రమాల్లో ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. పలువురు నాయకులు పార్టీలో చేరడంతో వారికి ఆయన పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. గ్రామ శాఖ కార్యదర్శి భూషయ్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యుడు వేల్పుల వెంకన్న, మండల కార్యదర్శి రాంచరణ్, సోమయ్య, పల్లేటి వెంకన్న, అబ్రహం, నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులకు డీఏలను ప్రకటించాలి

సూర్యాపేటటౌన్ : ఉపాధ్యాయులకు పెండింగ్‌లో ఉన్న నాలుగు డీఏలను వెంటనే ప్రకటించాలని తెలంగాణ ప్రొగ్రెసివ్ టీచర్స్ యూనియన్ (టీపీటీయూ) అసోసియేట్ జిల్లా ప్రెసిడెంట్ నిమ్మల శ్రీనివాస్ మంగళవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా ప్రతి ఆరు నెలలకు ఒకసారి కరువు భత్యం పెంచాలన్నారు. 2022జూలై నుంచి డీఏలను చెల్లించడం లేదన్నారు. కావున పెండింగ్‌లో ఉన్న డీఏలను వెంటనే ప్రకటించాలన్నారు.

ఆంజనేయస్వామి ఆలయంలో అన్నదానం


మునగాల : అనాథ ఆశ్రమంలో అన్నదానం చేస్తున్న శివదుర్గ కమిటీ సభ్యులు

కోదాడరూరల్ : పట్టణ పరిధిలోని వీరబ్రహ్మేంద్ర స్వామి దేవాలయంలో కొలువైన అభయాంజనేస్వామి ఆలయంలో మంగళవారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. శివకోటి సుభద్రదేవి జ్ఞాపకార్థం శివకోటి వెంకటేశ్వరరావు, రాళ్లబండి శంకరాచారి జ్ఞాపకార్థం వరలక్ష్మి, ప్రసన్నకుమార్ సుధాలు అన్నదానం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో జూకురి అంజయ్య, కోట తిరపతయ్య, హనుమంతరావు, కృష్ణమూర్తి, సత్యం, వంశీకృష్ణ ఉన్నారు.

వృద్ధాశ్రమంలో అన్నదానం

మునగాల : మండలంలోని ముకుందాపురం గ్రామ శివారులో గల ఇందిర అనాథ వృద్ధాశ్రమంలో వృద్ధులు, అనాథలకు మంగళవారం గ్రామానికి చెందిన శివదుర్గ కమిటీ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కమిటీ సభ్యులు, గ్రామపెద్దలు, వృద్ధాశ్రమం నిర్వాహకులు, సిబ్బంది పాల్గొన్నారు.